జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం



## నిజామాబాద్

మంగళవారం 18 జూన్ 2024 పేజీలు 8



# సీజనల్ పంజా

- అప్రమత్తమైన వైద్య ఆరోగ్య శాఖ
- మలేరియా, డెంగీ నివారణ నెలలుగా జూన్, జూలై - ఆశా కార్యకర్తల వద్ద టెస్టింగ్

**నిజామాబాద్ జూన్ 17 :** వానాకాలం ప్రారంభానికి ముందే సీజనల్ వ్యాధులు పంజా విసురుతున్నాయి. ములుగు ఏజెన్సీ ప్రజలను ముఖ్యంగా గొత్తికోయగూడేలను ప్రతీయేడు భయపెట్టే మలేరియా, డెంగీ ఈసారి పడగ విప్పుతున్నాయి. ప్రస్తుతం గొత్తికోయ గూడేల్లో పాజిటివ్ కేసులు వెలుగు చూడటంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. వ్యాధులను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించడంతోపాటు రోగికి మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అత్యధిక అటవీ ప్రాంతం ఉన్న ములుగు ఏజెన్సీలో మలేరి యా, డెంగీతోపాటు డయేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలడం పరిపాటే. అయితే మండు వేసవిలో 13 మలేరియా, నాలుగు డెంగీ కేసులు మొత్తం 17 పాజిటివ్ కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. గోవిందరావుపేట పీహెచ్‌సీ పరిధిలో నలుగురికి, తాడ్వాయి పరిధిలో ఆరుగురికి, కాటాపూర్, కొడిశాల, కన్నాయిగూడెం పీహెచ్‌సీల పరిధిలో ఒక్కొక్కరికి మలేరియా నిర్ధారణైంది. అదేవి ధంగా వెంకటాపూర్(రామప్ప) పీహెచ్‌సీ పరిధిలో ఒకరికి, రాయినిగూడెం పరిధిలో ఇద్దరికి, పస్రా పరిధి లో ఒకరికి డెంగీ సోకింది. వ్యాధిగ్రస్తులంతా గొత్తికో య గూడేలకు చెందిన వారు కావడం గమనార్హం. దోమలు, కలుషిత తాగునీటితో వ్యాధి సోకినట్లు నిర్ధారణైంది. చికిత్స అనంతరం వారంతా కోలుకు న్నారు. గతేడాది 79 మలేరియా, 30 డెంగీ కేసులు వెలుగు చూశాయి.

## జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎంఎల్‌బి) ఇండియా కప్-2024

### పోటీలకు బయలుదేరిన సత్యశోధక్ పాఠశాల జట్టు

**సిరికొండ, జూన్ 17 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో జరిగే జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్ బాల్ ఇండియా-2024 కప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు సోమవారం బయలుదేరారు. ఈ నెల 19 నుంచి 23 వరకు జరిగే ఈ పోటీలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల తరపున సత్యశోధక్ పాఠశాల జట్టు పాల్గొనడం జరుగుతుంది. ఈ జట్టులో పాఠశాలకు చెందిన పి. హేమంత్,డి.శ్రీకాంత్, కె.హర్షవర్ధన్, జి.విశాల్ డి.అన్వేష్, బి.తిరుపతి, యస్ . స్నేహిత్, కే . శ్రీకాంత్,బి.సాత్విక్, జి.ప్రతీప్, బి హర్షిత్, కె. అజయ్ తో పాటు కోచ్ మేనేజర్లుగా అనికేత్,సంతోష్, అనిల్ లు వ్యవహరించనున్నారు. జాతీయ స్థాయికి పోటీలలో పాల్గొను క్రీడాకారులకు అవసరమైన క్రీడా పరికరాలను కిట్టులను నేడు పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అందించి అభినందించడమైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి,మంచి నైపుణ్యతతో జాతీయ స్థాయి పోటీలలో రానించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు పాఠశాల పి. ఈ. టీ లు అనిల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బక్రీద్ వేడుకలు

**సిరికొండ, జూన్ 17 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** మండలంలో సోమవారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు ముందుగా ముస్లిం సోదర సోదరీమణులు ఈద్గాహేల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం అలైబలై చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు అనంతరం పేదవారికి కురుబాని అందజేశారు.



# న్యావనంది గ్రామంలో భారీగా చోరీ

**ఆధారాలు సేకరించిన క్లూస్ టీం - కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**





**సిరికొండ జూన్ 17 ప్రజా జ్యోతి శ్రీనివాస్:** మండలంలోని న్యావనంది గ్రామానికి చెందిన గణపురం శ్యామల అనే మహిళ ఇంట్లో భారీగా చోరీ జరిగినట్లు స్థానిక సీఐ బిక్షపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రెండు రోజుల క్రితం శ్యామల తన పెద్ద నాన్న చనిపోయాడని రావుట్ల గ్రామానికి తన చిన్న కొడుకు తో పాటు వెళ్ళినదని, ఇంటి వద్ద మిగతా ఇద్దరు కుమారులు రోహిత్ మరియు ప్రణయ్ లు ఉన్నారని, రోజు మాదిరిగానే నిన్న తేదీ 16 రోజున రాత్రి పది గంటలకు రోహిత్ కింద ఇంటికి తాళం వేసి పైన ఇంటికి తన తమ్ముడు ప్రణయ్ మరియు అతని స్నేహితుడు మారుతీ లతో వెళ్లి పడుకొన్నారు. మరునాడు ఉదయం 7:20 గంటలకి రోహిత్ కిందికి వచ్చి చూసే సరికి ఇంటి తలుపులు తెరిచి ఉండగా, లోపలికి వెళ్లి చూడగా బెడ్ రూం తెలువు తెరిచి ఉందని, తాళం అలాగె ఉండి గడియ క్లిప్ లు విప్పి ఉన్నాయని, భయభ్రాంతులకు గురై రోహిత్ వెంటనే ఇట్టి సమాచారం తన తల్లి శ్యామల కి ఫోన్ లో తెలుపగా, ఆమె వచ్చి చూసేసరికి బెడ్ రూం లోని కప్ బోర్డ్ లో ఉన్న బంగారు హారం ( 9 తులాలు ), బంగారు నల్లపూసల హారం ( 4 తులాలు ), బంగారు చైన్ ( 3తులాలు ),బంగారు బ్రాస్లెట్ ( 2 తులాలు ), బంగారు ఉంగరం ( 1/2 తులం ) ఎవరో దొంగలు దొంగిలించుకొని వెళ్ళినారని పిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి క్లూస్ టీం ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్ళేటప్పుడు ఇళ్లకు తాళాలు వేసి ఇట్టి సమాచారం స్థానిక పోలీస్ స్టేషన్లో అందించాలని దీనితో గ్రామంలోని ప్రజలను అప్రమత్తం చేస్తామని ఆయన గ్రామ ప్రజలను కోరారు. త్వరలోనే దొంగతనం చేసిన వారిని పట్టుకుంటామని తెలిపారు.

## బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయుల్ని ప్రశ్నిస్తున్న విద్యార్థుల తల్లీ,తండ్రులు

**మా పిల్లల్ని మీ బడికి పంపుతాం సరే మరి మీ పిల్లల్ని ఏ బడికి పంపుతారు సారు**

**(ఏ.ఐ. ఎస్. బి) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్**



**రుద్రూర్, జూన్ 17 (ప్రజా జ్యోతి) :** అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక హక్కుగా అందించాలని ప్రతి ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను ప్రభుత్వ బడులోనే చేర్పించాలని, ఈ విషయంపైన గౌరవనీయులు జిల్లా కలెక్టర్ చొరవ చూపించాలని మార్పు మన జిల్లా నుంచే మొదలు కావాలని (ఏ.ఐ. ఎస్. బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు విద్యార్థుల తల్లీ, తండ్రులు మా పిల్లల్ని మీ ప్రభుత్వ బడులో చేర్పిస్తాం మరి మీ పిల్లల్ని ఏ బడిలో చేర్పిస్తారని ప్రశ్నిస్తున్నారాని ఆయన అన్నారు. మీ పిల్లల్ని ఏమో ప్రైవేట్ స్కూల్ కార్పొరేట్ స్కూలల్లో చేర్పించండి మా పిల్లల్ని ఏమో ప్రభుత్వ బడులో చేర్పించాలా అని విద్యార్థుల తల్లీ,తండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి మాటలు వినలేక చాలా గ్రామల్లో ఉపాధ్యాయులు తూ తూ మంత్రాంగ బడిబాట కార్యక్రమాని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో నెలకు 60 వేల రూపాయలు పైచిలుకు జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు కేవలం 10 వేల రూపాయల జీతానికి పనిచేసే ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుల దెగ్గరకి వెళ్లి మా పిల్లలు ఎలా చదువుతున్నారని, బాగానే చదువుతున్నారా అని అడగడం చాలా ఆచార్యకారంగా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితితులు మారాలంటే గ్రామస్థాయి నుంచి ఉండే ఉపాధ్యాయుల నుంచి ప్రజాప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరూ ముందుకు అడుగువేసి వారి వారి గ్రామల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరచుకొని ప్రతి ఒక్క విద్యార్థిని ఆయా ఆయా గ్రామలల్లో ఉండే బడిలోనే చేర్పించే విదంగా చొరవ చూపించాలని ఆయన పేర్కొన్నారు. మెరుగైన విద్యా నిరుపేద అనగారిన విద్యార్థులకు అందాలంటే కింది స్థాయి నాయకుల నుంచి పెద్ద స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరు తమ విధిగా భావించి వారి పిల్లల్ని ప్రభుత్వ బడులోనే చేర్పించాలని ఆయన అన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు**



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 17:** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాక్లూర్ మండల కేంద్రంలోని ఈద్గా ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు వేర్వేరుగా కలిసి అలాయి బలయి తీసుకొని ముస్లింలకు ఈద్ ఉల్ అధా శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం ,సహణాలను ఇచ్చే సందేశాలను అందిస్తుందని దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు ఈ పండగ జరుపుకుంటారన్నారు.భక్తి భావంతో విశ్వాసం,కరుణ,ఐక్యత సంకేతమైన పండగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ముస్లింలు,మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి మండల కేంద్రంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వచ్చిందా కథనానికి స్పందన



**కోటగిరి, జోన్ 17, ప్రజా జ్యోతి.:** కోటగిరి మండల కేంద్రంలో వివిధ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉన్న గ్రామాన్ని ప్రజా జ్యోతి లో వచ్చిన కథనానికి పంచాయతీ సెక్రటరీ స్పందించి సోమవారం ఉదయమే ఎలక్ట్రిసిటీ సిబ్బందిని పంపించు కాలనీలో ఎక్కడెక్కడ అంధకారంలో ఉన్న వీధి స్తంభాలకు బల్బులను చెడు పనే తీసి కొత్త బల్బులను అమర్చడం జరిగింది ఈ సందర్భంగా కాలనీవాసులు రాబోయే వర్షాకాలం కనుక వీధి దీపాలు లేకపోతే చాలా ఇబ్బంది ఎదుర్కొంటామని వారన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇది దీపాలు పెట్టినందుకు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎలక్ట్రిక్ సిబ్బంది భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత యోగా శిక్షణ శిభిరం ప్రారంభం



**రుద్రూర్, జూన్ 17 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో పతంజలి యజ్ఞ సహిత యోగా కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం యోగా శిక్షణ శిభిరాన్ని యోగా సమిత సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ విశ్వనాథ్ మహాజన్ ప్రారంభించారు. ముందుగా యజ్ఞం నిర్వహించారు. అనంతరం ధ్యానం, యోగాసనాలు, సూక్ష్మ, స్థల వ్యాయమాలు అభ్యసనం చేయించారు. మరో నాలుగు రోజుల పాటు ఈ శిభిరం కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు.

## కోటగిరి గ్రామంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండగ ఘనంగా నిర్వహించారు



**కోటగిరి, జూన్ 17, ప్రజా జ్యోతి.:** కోటగిరి మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు పవిత్రమైన బక్రీద్ పండగ సందర్భంగా కోటగిరి గుట్టపై ఏదికా వద్ద నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు సార్ దాంట్లో ముగిసిన తర్వాత ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ పండగ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, మైనార్టీ కుల పెద్దలు పాల్గొన్నారు.

## కట్టారు పేరు మరిచారు



**రుద్రూర్, జూన్ 17 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో నూతనంగా గ్రంథాలయాన్ని నిర్మించారు. ఈ గ్రంథాలయాన్ని ఆగస్టు 28-2023 న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కానీ ఈ గ్రంథాలయానికి పేరు రాయడం మరిచారు. గ్రంథాలయానికి పేరు రాయడం మరువడంతో స్థానిక ప్రజలు ఇది అసలు ఏ కార్యాలయం అని ప్రశ్నించుకుంటున్నారు. కావున ఎప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి నూతన గ్రంథాలయానికి పేరు వ్రాయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.